## మోరపల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో (జడ్.పి.హెచ్.ఎస్) పాఠశాలలో వాటర్ ప్యూరిఫైయర్ ప్రారంభోత్సవం





**జనసముద్రం న్యూస్ జగిత్యాల జిల్లా:-ఆగస్టు 18**

మన గ్రామ పంచాయతీ తరపున స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ( జడ్.పి.హెచ్.ఎస్) విద్యార్థుల తాగునీటి అవసరార్థం అందజేసిన వాటర్ ప్యూరిఫైయర్ ను ఈ రోజు గ్రామ సర్పంచ్ శ్రీ కట్ట రాజేందర్ గారు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు మరియు పంచాయతీ కార్యదర్శి గారితో కలిసి ప్రారంభించడం జరిగింది.

పాఠశాల విద్యార్థులకు పరిశుభ్రమైన, సురక్షితమైన తాగునీటిని అందించాలనే సంకల్పంతో గ్రామ పంచాయతీ ఈ వితరణ చేపట్టింది అని సర్పంచ్ గారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. తమ పాఠశాలకు శుద్ధి చేసిన నీటి సౌకర్యాన్ని కల్పించినందుకు పాఠశాల యాజమాన్యం మరియు విద్యార్థులు గ్రామ పంచాయతీ పాలకవర్గానికి, సర్పంచ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కొండగట్టు వద్ద ప్రమాద స్థలాన్ని పరిశీలించిన జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్






**జనసముద్రం న్యూస్ జగిత్యాల జిల్లా: ఆగస్టు 18**

కొండగట్టు వద్ద నిన్న ఆర్టీసీ బస్ లారీ ఢీకొన్న ప్రమాద స్థలాన్ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పరిశీలించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, రహదారి పరిస్థితి, వాహనాల కదలిక, వేగంపై పోలీసు అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రమాదానికి గల కారణాలను అన్ని కోణాల్లో విచారించి సమగ్ర దర్యాప్తు వేగవంతం చేయాలని ఆదేశించారు. వాహనదారులు వేగ నియంత్రణ పాటిస్తూ, ఓవర్‌టేక్ సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ముందున్న వాహనాలకు తగిన దూరం పాటించాలని సూచించారు.